
ప్రియమైన అమ్మకు...

# إلى أمي الحبيبة

نسيم غازي



مكتب توعية الجاليات بالخبيب ببريدة

تلغو
٥١

دعوة | تعليم | مطبوعات | أعمال خيرية | رحلات الحج والعمرة

## أهداف المكتب

١ – الدعوة إلى الإسلام بلغات مختلفة.
٢ – طباعة وتوزيع الكتب والأشرطة الإسلامية بلغات مختلفة.
٣ – إهداء المصاحف والكتب والمقررات المدرسية على المحتاجين من المسلمين في الداخل والخارج.
٤ – إقامة الدروس العلمية والمحاضرات وحلق القرآن الكريم وتعليم اللغة العربية داخل المكتب وخارجه.
٥ – بناء المساجد وكفالة الدعاة والأيتام وغيرها من الأعمال الخيرية.
٦ – إقامة رحلات الحج والعمرة لعموم الوافدين.

Kingdom of Saudi Arabia
Foreigners Guidance Office in Al-Khobeb Buraidah
Tel : 06 – 3250142 Fax : 06 – 3264041
P.O. Box : 7909 Buraidah

{ طبع على نفقة مكتب توعية الجاليات بالخبيب ببريدة عام ١٤٢٢ هـ }
ص.ب: ٧٩٠٩ بريدة – ت/٠٦-٣٢٥٠١٤٢ ف/٠٦-٣٢٦٤٠٤١

ردمك: ٩٩٦٠ - ٧٨٣ - ٤٧ - ٢

مطبعة النرجس
ت: ٢٣١٦٦٥٣ ف: ٢٣١٦٨٦٦

## أهم فروع مركز توعية الجاليات بالقصيم

| م | المكتب | الهاتف |
|---|---|---|
| ١ | فرع المركز بالخبيب ببريدة | ٣٢٥٠١٤٢ |
| ٢ | فرع المركز بالصفراء ببريدة | ٣٨٣٠٠٧٢ |
| ٣ | فرع المركز بحي البشر ببريدة | ٣٨١٦٤٨٦ |
| ٤ | فرع المركز بالمذنب | ٣٤٢٠٨١٥ |
| ٥ | فرع المركز بالبدائع | ٣٣٢١٣٦٢ |
| ٦ | فرع المركز بالبصر | ٣٢٨٠٥٥٧ |
| ٧ | فرع المركز بالشماسية | ٣٤٠١٩١١ |
| ٨ | فرع المركز بالشيحية | ٣٣٠٠٠٧٢ |
| ٩ | فرع المركز بعقلة الصقور | ٢٤٣٠٠١٩ |
| ١٠ | فرع المركز بدخنة | ٢٣٢٠٢٣١ |
| ١١ | فرع المركز بقبة | ---- |
| ١٢ | فرع المركز بضرية | ٣٦٤٨٤٦٠ |
| ١٣ | فرع المركز بالربيعية | ٣٤٠١١٣٢ |
| ١٤ | فرع المركز بصبيح | ٢٣٥٠٣٧٩ |
| ١٥ | فرع المركز برياض الخبراء | ٣٣٤١٧٥٧ |
| ١٦ | فرع المركز بأبا الدود | ٣٤٥١٢٩٨ |
| ١٧ | فرع المركز بالقوارة | ٣٢٤٧٠٧٦ |
| ١٨ | فرع المركز بعيون الجواء | ٣٩١١٣١٣ |
| ١٩ | فرع المركز بالمنطقة الصناعية | ٣٨١٧٦٤٧ |
| ٢٠ | فرع المركز بالفوارة | ٣٢٣٥٥٠٣ |
| ٢١ | فرع المركز بقصيبا | ٣٢٣٩٠٢٧ |
| ٢٢ | المكتب النسائي ببريدة | ٣٢٤٣١٠٠ |

ప్రియమైన అమ్మకు...

Maa ke Naam Ek Khat
(Telugu)

# ప్రియమైన అమ్మకు...

ح مكتب الدعوة والإرشاد وتوعية الجاليات ببريدة ، ١٤٢٠هـ

فهرسة مكتبة الملك فهد الوطنية أثناء النشر

غازي ، نسيم

إلى أمي الحبيبة - بريدة.

٢٤ ص ؛ ١٢ × ١٧ سم

ردمك : ٢ - ٤٧ - ٧٨٣ - ٩٩٦٠

(النص باللغة تلغو)

١- الإسلام ٢- الوعظ والإرشاد

أ- العنوان

ديوي ٢٤٠ ٢٠/٠٢٥٠

رقم الايداع ٢٠/٠٢٥٠

ردمك : ٢ - ٤٧ - ٧٨٣ - ٩٩٦٠

అపార కృపాశీలుడు అనంత కరుణామయుడయిన అల్లాహ్ పేరుతో

# నా మాట

ఈ ఉత్తరం ఇప్పటికి దాదాపు ఇరవై సంవత్సరాల క్రితం వ్రాశాను. అప్పుడు నేను ఒక ధార్మిక పాఠశాల, జామియతుల్ ఫలాహ్, బిలేరియా గంజ్ (ఆజమ్‌గఢ్ జిల్లా)లో విద్యనభ్యసిస్తున్నాను. ఆ కాలంలో అప్పుడప్పుడు ఇంటికి కూడా వెళ్ళేవాడిని. ఇస్లామ్ స్వీకారానికి పూర్వం నేను హిందూ సమాజంలోని అగర్వాల్ కుటుంబానికి చెందినవాణ్ణి. మా నాన్నగారు మరణించినప్పుడు నా వయస్సు తొమ్మిది సంవత్సరాలు. ఒక రోజు ఇస్లామ్ స్వీకరించే భాగ్యం నాకు లభిస్తుందన్నది నా ఊహకు కూడా అందని విషయం. మా పెద్దన్నయ్య మా కుటుంబ పెద్ద. ఇస్లామ్ విషయంలో ఆయన నాతో ఏకీభవించేవారు గనక, ఆయన ద్వారా నాకు ప్రోత్సాహమే లభించింది కాని ప్రతికూలం ఎదురవ్వలేదు. అయితే అమ్మ విషయం మాత్రం అందుకు భిన్నంగా ఉండేది. నేను ఇస్లామ్ స్వీకరించడం ఆమె సుతరామూ ఇష్టపడలేదు. ఆమెను అన్నింటికంటే ఎక్కువగా బాధించిన విషయం ఏమంటే నేనామెకు దూరంగా ఒక ధార్మిక పాఠశాలలో నేను చేరాను. అప్పటికి

నేను తరచూ ఇంటికి వెళ్ళివచ్చేవాణ్ణి. అమ్మ కూడా ఈ మహా వరప్రసాదాన్ని గ్రహించాలని సహజంగానే నేను మనసారా కోరుకునేవాణ్ణి. ఆమె మటుకు వీలయినంత త్వరగా నేను ఇస్లామ్‌ను వదిలేసి పాత ధర్మం వైపుకు తిరిగిరావాలని కోరుకునేది. వాస్తవానికి ఆమెకు నాపైగల అమితమైన మమతానురాగాల కారణంగా నా ఈ చేష్ట ఆమెకు నచ్చలేదు. ఆమె మానసికంగానూ, ఆధ్యాత్మికంగానూ ఆవేదనకు గురయింది. ఇది స్వాభావికమే. ఇస్లామ్ బోధనలు ఆమెకు విశదంగా తెలియవు. ముస్లిముల జీవితాలు ఇస్లామ్‌కు పూర్తిగా భిన్నంగానే కాక ఇస్లామ్ పట్ల ఏవగింపు కలుగజేసేవిగా కనిపిస్తున్నాయి. అందువల్ల ఆమె హృదయంలో ఇస్లామ్ కొరకు ఏ మాత్రం చోటు లేదు. నా గురించి ఆమెలో రకరకాల ఆలోచనలు తలెత్తేవి. ఇతరులూ బహు విధాలుగా రేకెత్తించేవారు. ఈ లేఖలో కొన్నింటిని పేర్కొన్నాను. నేను వీలైనంతవరకు ఆమె సందేహాలను, సంశయాలను దూరం చేయడానికి, ఇస్లామ్ బోధనల్ని విశదపరచడానికి ప్రయత్నింఛేవాడిని. ఈ ప్రయత్నం ఒక్కోసారి సంభాషణ ద్వారాను, మరోసారి ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారాను కొనసాగేది.

నేను జన్మించిన తరువాత హైందవ ఆచారం ప్రకారం మా వంశ గురువులవారు, నా హస్తరేఖలు, నా జాతకం చూసి నా భవిష్యత్తు గురించి అనేక విషయాలు మా అమ్మకు చెప్పారు. అందులో ఒకటి, "నీ కొడుకు నీకు కాకుండా పోతాడ"న్నది. నేను ఇస్లామ్ స్వీకరించిన తరువాత ఆచార్యులవారు చెప్పిన జోస్యం నిజమయినట్లుగా ఆమెకు అగుపడసాగింది. అనేకసార్లు



ఆ విషయాన్ని ప్రస్తావించి ఆవిడ నాకు నచ్చజెప్పడానికి ప్రయత్నించేది.

ఇస్లామ్‌లో మంచి అన్నదేదీ లేకపోయినా, నా కొడుకు మౌలానాగారి వలలో చిక్కుకున్నాడు అనే విషయం ఆమె హృదయంలో బాగా నాటుకుపోయింది. ఈ లేఖలో ఆమెకున్న ఈ అపోహను దూరం చేయడానికీ ప్రయత్నించాను. దాంతో పాటు ఇస్లామ్ వైపుకు కూడా ఆమెను ఆహ్వానించాను. నా ఉద్దేశ్యం, ఇస్లామ్ పట్లను, నా పట్లను కేవలం ఆమెకున్న అపోహల్ని, అపార్థాలను దూరం చెయ్యడమే కాదు. ఈ సత్యాన్ని ఆమె కూడా స్వీకరించి, దైవ ప్రసన్నత పొంది, స్వర్గానికి అర్హురాలు కావాలని, నరకాగ్ని నుండి ఆమె రక్షింపబడాలన్నది నా ప్రగాఢ వాంఛ, కృషి కూడా.

ఈ లేఖ చదివిన తరువాత ఆమెలో భావ తీవ్రత కాస్త తగ్గినా, తన పూర్వీకుల మతం వదలడానికి మాత్రం ఆమె సిద్ధం కాలేదు. నేను ఆమెకు నచ్చజెప్పడానికి సతతం ప్రయత్నం చేస్తుండేవాడిని. ఆమె హృదయ కవాటాలు సత్యం కొరకు తెరచుకోవాలని దైవాన్ని వేడుకునేవాణ్ణి కూడా. దాదాపు మూడు సంవత్సరాల ఎడతెగని కృషి తరువాత అల్లాహ్ అనుగ్రహం కలిగింది. ఆమెకు సత్యధర్మానికి స్వాగతం పలికే బుద్ధి కలిగింది. ఆవిడ తన పురాతన ప్రవర్తనకు పశ్చాత్తాప్పడింది. నా మాతృమూర్తి నేడు ఇస్లామ్‌పై సుస్థిరంగా, సంతృప్తిగా ఉంది. ఆమెకు ఇస్లామ్ పట్ల కలిగిన అవ్యాజాభిమానానికి తార్కాణంగా అనేకసార్లు ఖుర్‌ఆన్ లాంటి ఉద్గ్రంథం, హిందీ అనువాదాన్ని అనేకమార్లు అధ్యయనం చేసింది. నేడు, ప్రజలు ఇస్లామ్‌ను అర్థం

చేసుకునే ప్రయత్నం చెయ్యాలని, ముస్లిమ్‌లు తమ జీవితంలో ఇస్లామ్‌ను పూర్తిగా అనుసరించాలని, ఇస్లామ్ పట్ల ప్రబలిపోయిన అపోహలను దూరం చేసి, ఇస్లామ్ బోధించే మహత్తర శిక్షణల్ని సామాన్య ప్రజలకు చేరవేయాలని ఆమె ఆవేదన చెందుతూ ఉంటుంది.

ఇదో వ్యక్తిగత లేఖ. దీన్ని ప్రచురించడం మూలాన సత్య ప్రేమికుల ఆత్మలకు సన్మార్గ దర్శనం జరగాలని, మనం సత్యధర్మంపై స్థిరంగా నిలబడగలగాలని, మృత్యువు సంభవించే వరకు ఇస్లామ్‌నే అనుసరించగలగాలని ఆకాంక్షిస్తూ అల్లాహ్‌ను వేడుకుంటున్నాను.

నసీమ్ గాజి

జూన్ : 1980

# ప్రియమయిన అమ్మకు....

ప్రియమయిన అమ్మా !

అస్సలాము అలా మనిత్తజఅల్ హుదా.

దైవానుగ్రహం వల్ల నీవు క్షేమమని తలుస్తాను. నీ మమతానురాగాల లేఖ అంది చాలా రోజులయ్యింది. కాని కొన్ని అనివార్య కారణాల వల్ల వెంటనే జవాబు వ్రాయలేక పోయాను. అందుకు క్షంతవ్యుణ్ణి.

అమ్మా ! ఏ విధంగా నీ హృదయం నా జ్ఞాపకం వల్ల తల్లడిల్లిపోతుందో, అదే విధంగా నా మనస్సు కూడా నీ ప్రేమ వాత్సల్యాలకై పరితపించిపోతోంది. కాలే పెంకుపై గింజ లాంటి అనుభూతి నాకు కలుగుతుంది. ఎగిరి నీ వద్దకు చేరాలన్న కోరిక కలుగుతుంది. కాని ధార్మిక విద్యార్జన నన్ను కట్టిపడేస్తుంది. ధార్మిక విద్య అభ్యసించేది లేకపోతే నీ వాత్సల్య ఛాయకు దూరంగా ఉండేవాడినే కాను. ధార్మిక విద్య అభ్యసించడం ఎంతో ముఖ్యం, మరెంతో అవసరం. అందువల్లనే నీతో ఎడబాటును కూడా సహిస్తున్నాను. కాని నీవు బాగా జ్ఞాపకం వస్తుంటావు. తరచుగా నీ గురించే ఆలోచిస్తుంటాను. ఎందుకు

ఆలోచించను, నీ ఉపకారాలెన్నో నాపై ఉన్నాయి. వాటిని నోటితోగాని, మరే విధంగాగాని దానికి బదులు తీర్చలేనమ్మా.

అమ్మా! అప్పుడప్పుడు నీవు పలికే మాటలు నా అంతర్యాన్ని కలచివేస్తాయి. "నా కొడుకు నా చేయి దాటిపోయాడు," "మౌలానాగారు నా గారాలపట్టిని అపమార్గం పట్టించాడు," "నీ కొడుకు నీకు కాకుండా పోతాడని, పరాయివాడయిపోతాడని శాస్త్రులవారు చెప్పింది నిజమయింది," అనే నీ మాటలు నన్ను సతతం వెంటాడుతూ ఉంటాయి. నా విషయంలో నీకు ఈ సంశయాలు ఎందుకు ఏర్పడ్డాయో బోధపడేదికాదు. నాలో నీకు కనిపించిన దుర్నడత ఏమిటో, ఏ కారణాన నీవు నా పట్ల సందేహాలకు గురయ్యావో ఆలోచించి తల బ్రద్దలయ్యేది.

మా మంచి అమ్మవు కదూ, నీకు ఈ సంశయాలు కలగడానికి కారణం ఒక్కటేగా, నేను కేవలం అల్లాహ్‌ను నా ప్రభువుగా భావించి, ఆయన ప్రవక్తను విశ్వసించడం వల్లనేగా? నా జీవితం మొత్తాన అల్లాహ్ ఆదేశాల కనుగుణంగా గడుపుతానని నిర్ణయించుకున్నాననేగా! అల్లాహ్‌తోపాటు మరెవ్వరినీ ఆయనకు సహవర్తులుగా భావించనని, అల్లాహ్‌నే ఆరాధ్యునిగా, పోషకునిగా, పరిపాలకునిగా భావిస్తున్నాననేగా నీ అనుమానాలు? ఆయనే పుట్టించినవాడు, జీవితం గడపడానికి కావలసిన సరంజామా సమకూర్చినవాడు, నీరు మొదలుకుని దుస్తుల వరకు అన్ని ఏర్పాట్లూ చేసినవాడు ఆయనే అయినప్పుడు, మరణించిన తరువాత ఓ రోజున, ప్రపంచంలో మనం చేసినదానంతటికీ లెక్క తీసుకుంటాడనే విషయాన్ని నేను నమ్మడం కారణంగానేగా నీ కినుక? తాను పంపిన ఆదేశాలను అనుసరించినవాణ్ణి,



ఆయన స్వర్గంలో ప్రవేశింపజేస్తాడని, ఆయన పంపిన ఆదేశాలను పాటించనివాణ్ణి నరకాగ్నిలో పడవేస్తాడని విశ్వసించడం మూలానేనా? అవునమ్మా, నేను చేసిన తప్పు ఇదే— నరకాగ్ని నుంచి తప్పించుకుని, స్వర్గంలో ప్రవేశించాలని, దైవ సందేశహరులు ముహమ్మద్ (సఅసం) ద్వారా అల్లాహ్ పంపిన ఆదేశాలను ఆచరిస్తానని నిర్ణయించుకున్నాను. ఆయన చెయ్యమన్న పనులన్నీ చేస్తాను. ఆయన కూడదన్న పనులన్నింటికీ దూరంగా ఉంటాను. ఒక్క మాటలో చెప్పాలంటే ముస్లిమ్‌గా జీవితం గడుపుతాను. ముస్లిమ్ అంటే దైవ విధేయుడనేనమ్మా అర్థం. అమ్మా! ఫలితంగా నేను అల్లాహ్ కాదన్న చెడులన్నింటికీ దూరమయ్యాను. నీకు తెలుసు, ముస్లిమ్ కావడానికి పూర్వం నేను దొంగతనం చేసేవాణ్ణి, అబద్ధాలాడేవాణ్ణి, సినిమాలు చూసేవాణ్ణి, పోకిరి పనులు అనేకం చేసేవాణ్ణి. ఈ చెడులన్నీ నేను ముస్లిమ్ అవగానే మటుమాయమైపోయాయి. కారణం తెలుసా అమ్మా? అల్లాహ్ వాటిని నిషేధించినప్పుడు నేనెలా చెయ్య సాహసిస్తాను?

అమ్మా, నేను స్వీకరించిన ధర్మం, అంటే ఇస్లామ్ మానవులందరికై దైవం పంపిన ధర్మం. ఇందులో మనిషి ఎలా జీవించాలో అన్ని విషయాలూ వివరంగా తెలుపబడ్డాయి. ఆరాధన ఎలా చెయ్యాలో, మనుషుల మధ్య వ్యవహారాలు చేసే విధానాలేవో, రాజకీయాల్లో ఎలా పాలుపంచుకోవాలో, ప్రభుత్వ పరిపాలన ఎలా జరపాలో, మన నడవడి ఎలా ఉండాలో తెలుపడంతోపాటు అన్నపానీయాలు, వస్త్రధారణ, నిద్రించడం, మేలుకోవడం, వీధిలో నడవడం, మాట్లాడడం, మాట్లాడక

పోవడం, వివాహాది కార్యాలు, పరస్పర సంబంధాలు— ఒక్కటేమిటి, అన్ని విషయాలలో మార్గం చూపించాడు అల్లాహ్. తల్లిదండ్రులు, సోదరులు, భార్యాభర్తలు, ఇరుగుపొరుగువారు, స్నేహితులు, శత్రువులు, అయినవారు, కానివారు, అందరూ ఒకరితోనొకరు ఎలా మెలగాలో అల్లాహ్ అతి స్పష్టంగా తెలిపాడు. ఇక నేను అల్లాహ్ తెలిపిన విధంగా, ఆయన కోరిన విధంగానే జీవిస్తానని నిర్ణయించుకున్నాను గనక, తల్లిదండ్రుల విషయంలో కూడా ఆయన మార్గదర్శకత్వాన్నే కోరుకుంటాను. వారి ఎడల నా ప్రవర్తన అల్లాహ్, ఆయన ప్రవక్త బోధించిన విధంగానే ఉంటుంది. తల్లిదండ్రుల పట్ల ఏ విధంగా ప్రవర్తించాలని అల్లాహ్, ఆయన ప్రవక్త ఆదేశించారో నేను నీకు వివరించదలిచాను.

అల్లాహ్ తన గ్రంథంలో తల్లిదండ్రుల పట్ల ఉత్తమ రీతిలో ప్రవర్తించమని పలుచోట్ల ఆదేశించాడు. అంటే వారితో ఎంతో మంచిగా నడచుకోవాలని, వారిని ఏ విధంగానూ బాధించరాదని, వారి మాటను శిరసావహించాలని, వారు చేసిన మేళ్ళకు కృతజ్ఞులయి ఉండమని దాని భావం. ఈ విషయాలనే దైవ సందేశహరులు ముహమ్మద్ (సఅసం) కూడా ముస్లిములకు బోధించారు. ఒకసారి మహా ప్రవక్త ముహమ్మద్ (సఅసం)ను ఒక వ్యక్తి. "దైవానికి అన్నింటికంటే ప్రీతికరమయిన పని ఏది ?" అని అడగ్గా, దానికి దైవ ప్రవక్త (సఅసం), "క్రమానుగతంగా నమాజు చెయ్యడం" అని బదులిచ్చారు. అ తర్వాత "ఏ ఆచరణ అల్లాహ్‌కు అన్నిటికంటే ప్రీతిపాత్రమయినదీ ?" అని అడగ్గా, ఆయన (సఅసం) సమాధానంగా, "తల్లిదండ్రులతో



ఉత్తమ రీతిలో ప్రవర్తించడం" అన్నారు. మరోసారి దైవ ప్రవక్త (సఅసం) వద్దకు ఓ వ్యక్తి వచ్చి, "హిజ్రత్ చేస్తానని, జిహాద్ చేస్తానని, మీ చేతి మీదుగా ప్రమాణం చేసి దానికి ప్రతిఫలం అల్లాహ్ ప్రసాదించాలని కోరుకుంటున్నాను" అని అన్నాడు. అప్పుడు ఆయన (సఅసం) ఆ వ్యక్తిని, "నీ తల్లిదండ్రులలో ఎవరయినా సజీవంగా ఉన్నారా ?" అని అడిగారు. "అల్లాహ్ కృప వల్ల ఇద్దరూ సజీవంగానే ఉన్నా"రని అతను బదులిచ్చాడు. అప్పుడు దైవ ప్రవక్త (సఅసం), అతన్ని జిహాద్, హిజ్రత్ చేయడానికి బదులు తల్లిదండ్రుల సేవ చెయ్యమని, వారి పట్ల మంచిగా వ్యవహరించమని బోధించి పంపిస్తూ, "జిహాద్, హిజ్రత్ చేసినంత పుణ్యఫలం నీకు లభిస్తుందని" హామీనిచ్చారు. మహా ప్రవక్త (సఅసం) ఇలా ప్రవచించారు : "తల్లిదండ్రులే నీ స్వర్గం, వారే నీ నరకం" అని నుడివారు. అంటే నీవు నీ తల్లిదండ్రుల మాట విని, వారి సేవ చేసి వారితో ఉత్తమ రీతిలో వినమ్రతతో వ్యవహరించిసట్లయితే, వారి పట్ల కృతజ్ఞతా భావంతో మసలుకున్నట్లయితే స్వర్గ ప్రవేశం లభిస్తుంది. అలా చేయకుండా అవిధేయత చూపి, వారిని బాధ పెట్టి, దురుసుగా మాట్లాడినట్లయితే, మండే నరకాగ్నిలో పడిపోతావు. ఈ విధంగా పలుమార్లు తల్లిదండ్రులతో ఉత్తమ సంస్కారంతో ప్రవర్తించమని ప్రజలకు ఉద్బోధించారాయన (సల్లల్లాహు అలైహి వ సల్లం).

ఒకచోట అల్లాహ్ ఖుర్‌ఆన్‌లో ఇలా ప్రవచించాడు : "తల్లిదండ్రులలో ఏ ఒకరయినా, లేదా ఇద్దరూ వృద్ధాప్యానికి చేరుకున్నట్లయితే, వారికి అయిష్టమయిన ఏ మాటా పలకకండి. వారిని చూచి చీదరించుకోకండి." అంటే వారిని కొట్టడం,..

తిట్టడం, కష్టపెట్టడం అలా ఉంచి వారిని ఏ కాస్తా రుచించని మాట కూడా పలకరాదని, ఒకవేళ వారు ఎప్పుడయినా మీకు ఇష్టంగాని మాట పలికినా, లేక మీకు పడని మాట పలికినా దాన్ని భరించమని, వారిని ఈసడించుకోరాదని, వారు ఎల్లప్పుడూ ఉల్లాసంగా, సంతోషంగా ఉండేలా చూడమని, వారు ఆగ్రహించకుండా చూడాలని అర్థం.

ఒకసారి మహా ప్రవక్త (సఅసం), "దైవ ప్రసన్నత తండ్రి ప్రసన్నతలో ఉంది. దైవాగ్రహం తండ్రి ఆగ్రహంలో ఉంది" అని బోధించారు.

అంటే నీ తండ్రి చెప్పినట్లు విని, ఆయన్ని సంతోషపెడితే అల్లాహ్ కూడా సంతోషిస్తాడు. అలాకాక ఆయన్ని ఆగ్రహపరచినట్లయితే అల్లాహ్ కూడా ఆగ్రహిస్తాడు. తల్లిదండ్రుల్ని సంతోషపెట్టాలని కూడా కారుణ్యమూర్తి (సఅసం) చాలా తాకీదు చేశారు.

తల్లిదండ్రులకు ఎంతో మక్కువతో సేవ చేయాలని కూడా తాకీదు చేశారు. తల్లిదండ్రుల సేవ చేసే మనిషి ఇహపర సాఫల్యం పొందగలుగుతాడని, తల్లిదండ్రుల సేవ ఆయుష్షును, ఉపాధినీ పెంచుతుందని తెలిపారు. దైవ ప్రవక్త ఇలా ఉపదేశించారు :

"తల్లిదండ్రులకు విధేయత చూపండి, మీరు ఏదయినా పని చేయతలపెట్టినప్పుడు అది ఎంత గొప్ప కార్యమయినప్పటికీ తల్లిదండ్రుల అనుమతి తీసుకుని మరీ చెయ్యండి. తల్లిదండ్రుల ఆజ్ఞాపాలన స్వర్గ ద్వారాలను తెరుస్తుంది. అంటే ఎవరయితే



మనఃపూర్వకంగా వారి ఆజ్ఞల్ని పాలిస్తారో వారి కొరకు స్వర్గ ద్వారాలు తెరచుకుంటాయి. అలాంటివారు స్వర్గంలో ప్రవేశించ గలుగుతారు. మరెవరయితే వారి మాట వినరో, వారి ఆజ్ఞా పాలనకు విముఖులవుతారో అలాంటివారు నరకానికి పోయే మార్గం సుగమం చేసుకున్నట్లే."

అల్లాహ్ తన గ్రంథంలో ఇలా సూచించాడు : "తల్లిదండ్రులతో మంచిగా మాట్లాడండి, ఆదరణతో మర్యాదగా వ్యవహరించండి. వారితో అమర్యాదగా, కఠినంగా మాట్లాడేరు సుమా! వారి పట్ల వినయ వినమ్రతలతో మెలగండి, వారి ముందు పెద్దరికం చూపకండి."

ఒకసారి దైవ ప్రవక్త (సఅసం) సహచరుడయిన హజ్రత్ ఉమర్ (రజి) తన స్నేహితునితో ఇలా పలికారు, "నీవు నీ తల్లితో తియ్యగా మాట్లాడినట్లయితే, ఆమె అన్నపానీయాల పట్ల శ్రద్ధ చూపినట్లయితే తప్పకుండా స్వర్గానికి వెళతావు. అయితే నీవు మహా పాతకాలకు దూరంగా ఉండాలి."

అదే విధంగా మరో సహచరుడు అబూహురైరా (రజి) ఒక వ్యక్తితో, "తండ్రిని పేరుపెట్టి పలకరించకు, ఆయనకు ముందు నడవకు, ఆయనకన్నా ముందుగా కూర్చోబాకు"అని బోధించారు

ఇదే విధంగా అనేక చోట్ల తల్లిదండ్రుల ఎడల మర్యాదగా ఆదరంగా ప్రవర్తించమని ఆదేశించడం జరిగింది.

మహనీయ ముహమ్మద్ (సఅసం) తల్లిదండ్రులను ప్రేమించడం మహత్తర కార్యంగా పేర్కొన్నారు, దానికి ఎంతో పుణ్యఫలం లభిస్తుందన్నారు. సంస్కారం గల సంతానం తమ

తల్లిదండ్రుల్ని నిండు ప్రేమతో ఒక్కసారి చూసినా అల్లాహ్ వారికి దైవ స్వీకృతి పొందిన హజ్ చేసినంత పుణ్యఫలం ప్రసాదిస్తాడని కూడా అన్నారాయన (సఅసం).

దైవం తన గ్రంథం ఖుర్ఆన్‌లో ఇలా అన్నాడు: "సంపదకు ప్రథమంగా అర్హులు తల్లిదండ్రులే. మనిషి తన దగ్గరున్న సొమ్మును అనేక పనులకుగాను ఖర్చు చేస్తాడు. దేవుని దృష్టిలో అతని సొమ్ముపై అత్యధిక హక్కుగలవారు తల్లిదండ్రులు. వారికి ధన సహాయం చెయ్యాలి, ఆ తరువాతనే ఇంకెవరికయినా. తల్లిదండ్రులకై నిస్సంకోచంగా ఖర్చు చేయాలి, వాళ్ళకై ఖర్చు చేయడానికి లోభత్వం చూపరాదు." మహా ప్రవక్త (సఅసం) కాలంలో జరిగిన ఒక సంఘటన విని, లేక చదివి శరీరం గగుర్పొడుస్తుంది.

ఒకసారి ఒక వ్యక్తి మహనీయ ముహమ్మద్ (సఅసం) వద్దకు వచ్చి, 'నా తండ్రి అనుకున్నప్పుడల్లా నా సొమ్ము తీసుకుంటూ ఉంటాడు' అని ఫిర్యాదు చేశాడు. కారుణ్యమూర్తి (సఅసం) ఆ వ్యక్తి తండ్రిని పిలిపించారు. ఒక బలహీనుడైన వృద్ధుడు ఊతగర్ర ఆధారంగా పట్టుకుని వచ్చాడు. ఆ వృద్ధునితో ఆయన ఫిర్యాదు విషయం వాకబు చేశారు. దానికి ఆ ముసలివాడు: "దైవ ప్రవక్తా (సఅసం), ఒకనాడు ఇతడు బలహీనుడయి, అశక్తుడయి ఉన్నప్పుడు, నేను బలంగలవాణ్ణి, నేనప్పుడు ధనవంతుణ్ణి, ఇతనేమో ఏమీ లేనివాడు. నేనప్పుడు నా వస్తువులేవి తీసుకున్నా ఇతణ్ణి వారించేవాణ్ణికాను. ఈనాడు నేను బలహీనుణ్ణయ్యాను, ఇతడు బలవంతుడయ్యాడు. నా వద్ద నేడు ఏమీ లేదు, ఇతడేమో ధనవంతుడయ్యాడు. తన సంపదను



ఇతను నాకు దొరక్కుండా దాచిపెట్టుకుంటున్నాడు" అని బదులిచ్చాడు. ఆ ముదుసలివాని మాటలు విన్న మహనీయ ముహమ్మద్ (సఅసం) కన్నీరు కార్చారు; ఆ వృద్ధుని కొడుకుతో, "నీవూ, నీ సంపదా అంతా నీ తండ్రి సొంతం" అని ఉపదేశించారు.

ఈ హదీసు ద్వారా స్పష్టమయ్యే విషయం ఏమిటంటే, మనిషిలోని శక్తిసామర్థ్యాలకు, అతని వద్ద ఉన్నదాన్నంతటికీ కారణం అతని తల్లిదండ్రులే. అతనిదంతా తల్లిదండ్రుల కృషీ ప్రయత్నాల ఫలితమే. అందువల్ల అతని వ్యక్తిత్వం కూడా తన తల్లిదండ్రుల అధీనంలోనే ఉండాలి. వారు చెప్పినట్లే జీవించాలి. తన సంపద సయితం తల్లిదండ్రుల కొరకు ఖర్చు చేయాలి. వారు తమకు ఇష్టమయినట్లు తీసుకుంటే అడ్డగించనూ రాదు.

తల్లిదండ్రుల కొరకు దైవాన్ని ఇలా అర్థించాలని ఖుర్ఆన్‌లో బోధించబడింది: "ప్రభూ! నా తల్లిదండ్రులను కరుణించు. వారు మా కోసం ఎన్నో కష్టాలు సహించారు, ఎంతో శ్రమతో మా పోషణ చేశారు. నీవు కూడా వారిపై నీ కరుణామృతాన్ని వర్షింపజేయి."

తల్లిదండ్రుల్లో తండ్రికన్నా ఎక్కువ బాధ, కష్టపడేది తల్లి గనుక ఆమె తండ్రికన్నా అధికంగానే ప్రేమపాత్రురాలు. అందువల్లనే ఖుర్ఆన్‌లో ఆమెను గురించి ప్రత్యేక ప్రస్తావన ఉంది. మహాప్రవక్త (సఅసం) కూడా స్పష్టంగా ఉపదేశించారు, "తండ్రికన్నా ఎక్కువగా సేవకు అర్హురాలు తల్లి" అని. ఒకసారి ఒక వ్యక్తి దైవ సందేశహరుల్ని (సఅసం), 'ప్రవక్తా! నా సేవా

సత్ప్రవర్తనలకు అత్యధికంగా అర్హులయినవారెవరు?' అని అడిగాడు. దానికి మహా ప్రవక్త (సఅసం) 'నీ తల్లి' అని జవాబిచ్చారు. 'ఆ తరువాత ఎవరు?' అని మళ్ళీ అడిగాడతను. 'నీ తల్లే' అని సమాధానమిచ్చారాయన(సఅసం). 'ఆ తరువాతో?' అని తిరిగి ప్రశ్నించాడా వ్యక్తి. ఆయన (సఅసం), 'నీ తల్లి' అనే బదులిచ్చారు. మళ్ళీ ఆ వ్యక్తి 'ఆ తరువాత ఎవరు?' అని అడిగాడు. 'నీ తండ్రి' అని సమాధానమిచ్చారు ప్రవక్త మహనీయులు (సల్లల్లాహు అలైహి వ సల్లం).

ఒక సందర్భంలో దైవ ప్రవక్త (సఅసం), "స్వర్గం తల్లి పాదాల క్రింద ఉంది" అని సెలవిచ్చారు. అంటే నిండు గుండెతో తల్లి సేవ చేసి, ఆమెతో అత్యుత్తమ రీతిలో ప్రవర్తించి, ఆమెను సంతోషపెట్టినట్లయితే స్వర్గం ప్రాప్తిస్తుంది. ఆమెకు సేవ చేసి నీవు స్వర్గంలో ప్రవేశించవచ్చు అని అర్థం. ఇలాగే అనేక చోట్ల తల్లి సేవ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించడం జరిగింది.

ఒకవేళ తల్లిదండ్రులలో ఒకరో, లేదా ఇద్దరూ మరణించినట్లయితే వారికై అల్లాహ్‌ని ప్రార్థించాలి. 'ప్రభూ! వారిని క్షమించు. వారికి సుఖనివాసం ప్రసాదించు. స్వర్గంలో ప్రవేశింపజెయ్యి' అని వేడుకుంటూ ఉండాలని దైవ సందేశహరులు ముహమ్మద్ (సఅసం) ప్రబోధించారు.

అల్లాహ్ తల్లిదండ్రుల పట్ల ఉదారంగా వ్యవహరించాలని, విధేయత చూపాలని, వారిని సుఖపెట్టాలని, సేవ చేయాలనీ తాకీదు చేశాడు. దాంతోపాటు మరో విషయం కూడా స్పష్టం



చేశాడు. ఒకవేళ అల్లాహ్ నిషేధించిన పనులు చెయ్యాలని తల్లిదండ్రులు ఆజ్ఞాపించినట్లయితే, తల్లిదండ్రుల మాటను తిరస్కరించాలని బోధించాడు. నిజమే, వారు తప్పుడు విషయాలను చెయ్యమంటే ఒప్పుకోవడం ఎలా సాధ్యమవుతుంది? మంచి మాట మటుకు సంపూర్ణంగా శిరసావహించాలి.

నా ప్రేమ మకుటమయినయమ్మా!

నేను ముందే విన్నవించుకున్నాను, అల్లాహ్, ఆయన ప్రవక్త (సఅసం) ఇచ్చిన ఆదేశానుసారమే ఏ పనయినా చేస్తానని. అందువల్ల తల్లిదండ్రులతో ఎలా వ్యవహరించాలని ఆదేశించడం జరిగిందో అదే విధంగా నేను ప్రవర్తిస్తాను. తల్లిదండ్రులను గురించి దైవాదేశాలు ఏమిటో నీ ముందుంచాను. ఇన్షా అల్లాహ్ (దైవ చిత్తమైతే) వాటికనుగుణంగానే నడచుకుంటాను. ఈ విషయాలన్నీ శ్రద్ధగా చదివి, అర్థం చేసుకుని, నీ కుమారుడు నిజమే చెబుతాడని నమ్మితే అప్రయత్నంగా ఇలా అనుకుంటావు: "తప్పు, తప్పు, నా ఆలోచన సరి అయింది కాదు, నా కుమారుణ్ణి మౌలానాగారు అపమార్గం పట్టించారన్నది నిజంకాదు. ఇక నా కొడుకు నావాడు కాదు అన్న మాటా నిజం కాదు. నిజానికి మౌలానాగారు నా కొడుకును నా నిజమయిన కొడుకుగా మలిచారు. నా గుండెలో భాగంగా చేశారు. వాణ్ణి తప్పు మార్గాన కాదు, సన్మార్గాన పెట్టారు. వీడు ఇక మీకు దక్కడని పంతులు గారు చెప్పే మాట పూర్తిగా అబద్ధం, నిరాధారం."

అమ్మా, నేను నీవాణ్ణే, నన్ను నమ్ము తల్లీ! నీవాడిగానే ఉంటాను. నీ హృదయంలో తిష్టవేసిన కుశంకల్ని దూరం చేసుకో.

నేను ముందే చెప్పాను. ఇస్లామ్ మాత్రమే మానవునికి సరయిన మార్గం చూపే ఏకైక ధర్మం. ఇది దైవం పంపిన ధర్మం. ఇందులో జీవితపు అన్ని రంగాలకూ ఆదేశాలున్నాయి ఒక ధర్మం సత్యమయినదా లేదా అన్న విషయాన్ని పరీక్షించేందుకు ఒక్క రంగంలో దాని బోధనల్ని పరిశీలిస్తే సరిపోతుంది. తల్లిదండ్రులకు సంబంధించినంతవరకు ఇస్లామ్ బోధనలు నీ ముందుంచాను. వీటిని పరిశీలించి ఇస్లామ్ ధర్మం ఎలాంటిదో నిర్ణయించుకోవచ్చు.

ఇంత సమగ్రంగా, నిర్దిష్టంగా మరే మతంలోనయినా నియమాలూ, ఆదేశాలు తెలుపబడ్డాయా? ఇలాంటి ఆదేశాలు మరెక్కడా లేవనే నిర్ణయానికే వస్తావని నేను నమ్ముతున్నాను. ఇలానే జీవితంలోని సకల రంగాలలోనూ ఇలాంటి విశదమయిన ఆజ్ఞలే ఇవ్వబడ్డాయి, మానవాళికి వివరంగా మార్గం చూపబడింది.

అమ్మా, నా పెంపకం, నా బాగోగుల కోసం నీవు ఎన్నో బాధలు భరించావు. ఎన్నో కష్టాలు పడ్డావు. అవన్నీ నాకు బాగా తెలుసు. నీవు నా కోసం ఎన్నో ఆవేదనలు అనుభవించావు, నెలల కొద్ది కడుపులో దాచుకొని తిరిగావు. నేను ఈ ప్రపంచంలో అడుగిడినప్పుడు ఎదురయిన వర్ణనాతీతమయిన కష్టాలన్నీ భరించావు. నేనప్పుడు ఓ మాంసపు ముద్దను, పూర్తిగా అశక్తుణ్ణి, అసమర్థుణ్ణి. అయితే నీవు ఆ ముద్దను నీ ప్రాణప్రదంగా కాపాడావు. నేను కాస్త పెరగగానే విద్యాబుద్ధులకై ఏర్పాట్లు చేశావు. నా సుశిక్షణకై పాట్లుపడ్డావు. నాకు జబ్బు చేస్తే నీవు బాధపడేదానివి. నా కోసం రాత్రి నిద్రను, పగటి



విశ్రాంతిని వదలుకున్నావు. నాకు మంచి వంటకాలు తినిపించావు. ఒక్కోసారి నా కోసం పస్తులున్నావు. నాకు మంచి బట్టలు తొడిగించి, నీవు ముతక సతకతో సరిపెట్టుకున్నావు. నిజంగా, ఎన్ని ఉపకారాలున్నాయమ్మా నాపై. లెక్కలకు అందని, నోటికందనన్ని మహోపకారాలు చేశావు.

అమ్మా నీ ఉపకారాలకు బదులేమోకాని కృతజ్ఞతలు కూడా చెల్లించుకోలేనమ్మా. అందుకేనేమో దేవుడు కూడా నీ మాతృమూర్తి ఎడల ప్రత్యేక సేవా మర్యాదలతో మెలగమని ఆదేశించాడు.

అమ్మా నీవు నన్ను ప్రపంచంలో చెప్పలేనంతగా సుఖపెట్టావు. దానికి బదులుగా నేను నీకు ఇహలోకంలో ఏ సేవలు అందజెయ్యగలనుగాని, పరలోకంలో, శాశ్వతంగా ఉండే పరలోక జీవితంలో నిన్ను సుఖపెట్టాలన్నది నా ప్రగాఢ ఆకాంక్ష. నీవు పయనించి పరలోకంలో అంతంకాని సుఖం, ముగియని నెమ్మదిని చేరే మార్గాన్ని నీకు చూపాలని ఉంది. ఆ మార్గమే ఇస్లామ్. ఈ మార్గం అనుసరిస్తే ఇహ పర లోకాల సాఫల్యం లభిస్తుంది. అందువల్ల నీవు కూడా ఈ ధర్మాన్ని స్వీకరించి దాని ప్రకారంగానే జీవితం గడపాలని నా అభిలాష. ఇంట్లో అనేకసార్లు నా మనోగతాన్ని నీకు తెలుపడానికి ప్రయత్నించాను. ఈ రుజుమార్గానికి రమ్మని కూడా పిలిచాను. కాని నీవు ఏ మాత్రం శ్రద్ధ చూపలేదు. నేను ఎలాంటి ప్రతిఫలం కోసమూ పిలువడంలేదని నీకు బాగా తెలుసు. నాకు ఎలాంటి ప్రాపంచిక లాలస కూడా లేదన్నది నీకు తెలుసు. నాకు కనిపించే మండే అగ్ని నుండి నా తల్లిని కాపాడుకోవాలన్నదే నా తపన. నీవు

పయనించే మార్గం నిన్ను మంటల వైపుకు గొనిపోతోందమ్మా, కాని నీకిది తెలియడంలేదన్నదే నా బాధ. నీవు ఒక రైలులో ప్రయాణం చేస్తున్నావు. ఆ రైలు పోయే మార్గంలో ఒక వంతెన ఉంది. ఆ వంతెనపై పట్టాలు ఊడదీసి ఉన్నాయి. ఆ సంగతి నాకు తెలుసు. ఈ రైలు బండి గమ్యస్థానానికి చేరుకునే బదులు దారి మధ్యలోనే పడిపోతుందని కూడా నాకు తెలుసు అందులోని ప్రయాణీకులంతా విన్నాశానికి గురవుతారు నా దగ్గర ఒక అందమయిన కారుంది అదెక్కి నేను గమ్యస్థానానికి సులువుగా చేరగలను. నేను మాటిమాటికీ స్టేషనుకు వచ్చి నిన్ను పిలుస్తున్నాను. అమ్మా, దిగిరామ్మా; ఈ ట్రయిను దారిలో పడిపోబోతోంది. నా కారులో ఎక్కమ్మా, ఇందులో వెళ్ళడమే శ్రేయస్కరమమ్మా అంటూ నేనేమో అదే పనిగా పిలుస్తూపోతున్నాను. నీవేమో అదే పనిగా వ్యతిరేకిస్తూ ఉన్నావు. వినాశకారి అయిన ఆ వంతెన రాకముందే నీవు రైలు దిగివచ్చి నా కారులో కూర్చున్నట్టయితే సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకుంటావు. లేనట్టయితే ఆ వంతెన వచ్చేస్తుంది. అందరిలాగే నీవు కూడా దుర్ఘటనపాలవుతావు. అప్పుడనుకుంటావు, నా మాట విని కారు ఎక్కి ఉంటే బాగుండేదని! నీవు ఏ జీవన శకటంలోనయితే పయనిస్తున్నావో అది మధ్యలోనే పడిపోనుంది. గమ్యస్థానానికి అది చేరనేజాలదు. నీవు నేనెక్కిన ఈ బండిలో— అంటే ఇస్లామ్ శకటంలోకి— వచ్చి ఎక్కినట్లయితే నీవూ సురక్షితంగా గమ్యాన్ని చేరుకోగలుగుతావు

నా హృదయాంతరాళంలో పెల్లుబికే భావావేశాలను నీ ముందుంచాను. నా మాటలు నీ హృదయానికి హత్తుకుపోవా



లని, నీవు రుజమార్గాన నడవాలని, మరణానంతరం దైవానికి ముఖం చూపించే స్థితిలో ఉండాలని, ఆయన కరుణానుగ్రహాలు పొందాలని అల్లాహ్‌ను వేడుకుంటున్నాను. ఆమీన్!

నా మాటలపై శ్రద్ధ చూపుతావని, నా తప్పులు క్షమిస్తావని, జవాబు రాస్తావని ఆశతో........

నీ ప్రేమపాత్రుడు,

నసీమ్ గాజి

—: సమాప్తం :—

## قائمة بأسماء وعناوين المكاتب التعاونية لتوعية الجاليات بالمملكة

| م | المكتب | الهاتف | الفاكس | العنوان |
|---|---|---|---|---|
| ١ | شعبة الجاليات (بالوزارة) | ٠١-٤٠١٠٩٣٢ | ٠١-٤٠١٠٨٩٢ | الرمز ١١١٣١ |
| ٢ | مكتب البطحاء بالرياض | ٠١-٤٠٣٠١٤٢ | ٠١-٤٠٥٩٣٨٧ | الرياض ١١٤٦٥ ص.ب ٢٠٨٢٤ |
| ٣ | مكتب البديعة بالرياض | ٠١-٤٣٣٠٤٧٠ | ٠١-٤٣٠١١٢٢ | الرياض ١١٤٥٦ ص.ب ٢٤٩٣٢ |
| ٤ | مكتب الربوة بالرياض | ٠١-٤٩٧٠١٢٦ | ٠١-٤٩٧٠١٢٦ | الرياض ١١٤٥٧ ص.ب ٢٩٤٦٥ |
| ٥ | مكتب الجاليات بالخرج | ٠١-٥٤٤٠٦٦٢ | ٠١-٥٤٤٠٩٨٣ | الخرج ١١٩٤٢ ص.ب ١٦٨ |
| ٦ | مكتب الجاليات بشقراء | ٠١-٦٢٢٢٠٦١ | ٠١-٦٢٢٢٠٦١ | شقراء ١١٦٩١ ص.ب ٢٤٧ |
| ٧ | مكتب الجاليات بمكة المكرمة | ٠٢-٥٧٤٤٩٦٦ | ٠٢-٥٤٢٩٢٨٧ | مكة المكرمة شارع الستين |
| ٨ | مكتب جاليات حي السلامة بجدة | ٠٢-٦٨٢٩٨٩٨ | ٠٢-٦٦٢٢٦٦٢ | جدة ٢١٤٥٢ ص.ب ٦٨٩٧ |
| ٩ | مكتب الجاليات بالطائف | ٠٢-٧٣٦٠٨٢٢ | ٠٢-٧٣٦٠٨٢٢ | الطائف ٨١٥ |
| ١٠ | مكتب الجاليات بالدمام | ٠٣-٨٢٧٢٧٧٢ | ٠٣-٨٢٧٤٧٠٠ | الدمام ٣٠٠٣١ |
| ١١ | مكتب الجاليات بالأحساء | ٠٢-٥٨٦٦٦٧٢ | ٠٣-٥٨٧٤٦٦٤ | الهفوف ٣١٩٨٢ ص.ب ٢٠٢٢ |
| ١٢ | مكتب الجاليات بالخبر | ٠٣-٨٩٨٧٤٤٤ | ٠٣-٨٩٥٤٣٢٦ | الدمام ٣١١٣١ |
| ١٣ | مكتب الجاليات بالخفجي | ٠٣-٧٦٦١٩٦٩ | ٠٣-٧٦٦١٩٦٩ | الخفجي ٣١٩٧١ ص.ب ١٥٨ |
| ١٤ | مكتب الجاليات بالقريات | ٠٤-٦٤٣٤٠٨٩ | ٠٤-٦٤٢٤٠٨٩ | القريات ص.ب ٣٥٦ |
| ١٥ | مكتب الجاليات بتبوك | ٠٤-٤٢١١٣١٥ | ٠٤-٤٢٢٨٥١١ | مركز الدعوة بتبوك |
| ١٦ | مكتب الجاليات بعرعر | ٠٤-٦٦١٠٥١٣ | ٠٤-٦٦١٠٥١٣ | عرعر ص.ب ٨٧٥ |
| ١٧ | مركز توعية الجاليات بالقصيم/بريدة | ٠٦-٢٢٤٨٩٨٠ | ٠٦-٣٢٤٥٤١٤ | بريدة ص.ب ١٤٢ |
| ١٨ | مكتب الجاليات بعنيزة | ٠٦-٣٦٤٤٥٠٦ | ٠٦-٣٦٤٤٥٠٦ | عنيزة ص.ب ٨٠٨ |
| ١٩ | مكتب الجاليات بالبكيرية | ٠٦-٣٣٥٩٢٦٦ | ٠٦-٣٣٥٩٢٦٦ | البكيرية ص.ب ٢٩٢ |
| ٢٠ | مكتب الجاليات بالمجمعة | ٠٦-٤٣٢٣٩٤٩ | ٠٦-٤٣٢٣٩٤٩ | المجمعة ١١٩٥٢ ص.ب ١٠٢ |
| ٢١ | مكتب الجاليات بالزلفي | ٠٦-٤٢٢٥٦٥٧ | ٠٦-٤٢٢٤٢٣٤ | ص.ب ١٨٢ الزلفي ١١٩٣٢ |
| ٢٢ | مكتب الجاليات بحائل | ٠٦-٥٣٣٤٧٤٨ | ٠٦-٥٤٣٢٢١١ | حائل ص.ب ٢٨٤٣ |
| ٢٣ | مكتب الجاليات بالباحة | ٠٧-٧٢٥١٨٥١ | ٠٧-٧٢٧٠٢٧٩ | الباحة / مكتب الدعوة والإرشاد |
| ٢٤ | مكتب الجاليات ببيشة | ٠٧-٦٢٢٢٤٧٤ | ٠٧-٦٢٢٢٤٧٤ | بيشة ص.ب ٣٥ |

مطبعة النرجس التجارية
NARJIS PRINTING PRESS
تلفون : ٢٣١٦٦٥٣ / ٢٣١٦٦٥٤
فاكس : ٢٣١٦٨٦٦ الرياض